www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 డిసెంబర్ 2024
5
అన్నమయ్య

విజయవాడలో సిఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న అన్నమయ్య, కడప జిల్లాల కలెక్టర్లు చామకూరి శ్రీధర్, డాక్టర్ చెరుకూరి శ్రీధర్,

సాగునీటి సంఘాల ఎన్నికలకు కౌంట్‌డౌన్

- ఎట్టకేలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- రహస్య బ్యాలెట్ ఎన్నికకు ప్రాధాన్యత
- కడపలో 206, అన్నమయ్యలో 94 సంఘాలు
- 14న చెరువులకు ఎన్నిక

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కౌంట్‌డౌన్ మొదలైంది. కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన నీటిపారుదల శాఖ ఆయా కలెక్టర్ల ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లా ఇరిగేషన్, రెవెన్యూ అధికార యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాయి. ఈ నెల 14న చెరువులకు, 17న డిస్ట్రిబ్యూటరీలకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైంది. ఉమ్మడి జిల్లాలకు చెందిన 300 చెరువుల కింద పంటలు సాగు చేస్తున్న రైతుల సభ్యత్వ నమోదు దగ్గర నుంచి ఎన్నికల అధికారుల నియామకం, ఎన్నికల నిర్వహణపై అవ గాహన కల్పించడం వంటి చర్యలతో ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థా యిలో సిద్ధమైంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లా నీటిపారుదల శాఖ, రెవెన్యూ యంత్రాంగాలు పరస్పర సమన్వయంతో ఎన్నికల అధికారుల శిక్షణ తరగతుల దగ్గర నుంచి రైతుల సభ్యత్వాలు, కౌంటింగ్ తీరుతెన్నుల వరకు ఎన్నికల ప్రక్రియకు అవసరమైన సరంజామాతో సిద్ధమయ్యాయి. బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం. కడప జిల్లాలో 206, అన్నమయ్య జిల్లాలో 94 సాగునీటి సంఘాలు ఉన్నాయి. జిల్లా సాగునీటి పారుదలశాఖ పరిధిలో ఆరు ఇరిగేషన్ సర్కిల్స్ పరిధిలోని మైనర్ 112, మీడియం 16, మేజర్ 78 వెరసి 206 సాగునీటి సంఘాలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 94 సాగునీటి సంఘాలు ఉన్నాయి. 2015లో అప్పటి టిడిపి సర్కారు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం తెలిసిందే. సుమారు పదేళ్లుగా సాగునీటి సంఘాలు మనుగడలో లేకపోవడంతో రైతుల్లో ఉత్సాహం కొరవడినట్లు కనిపిస్తోంది.

ఎట్టకేలకు నోటిఫికేషన్

ఎట్టకేలకు బుధవారం సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబర్, నవంబర్ మాసాల్లో రెండు దఫాలుగా ఎన్నికల తేదీలు వాయిదా పడడంతో ఎన్నికల నిర్వహణపై నిరుత్సాహం నెలకొంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల నీటి పారుదలశాఖా మంత్రి ఎన్నికల నిర్వహణ తేదీలను ప్రకటించడంతో జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సిద్ధమైంది. ఇప్పటికే ఆయా మండలాల వారీగా చెరువులు, రైతుల సభ్యత్వాల జాబితాలతో సిద్ధమై ఉన్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. చెరువుల జాబితా రూపకల్పన అనం తరం ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీరింగ్ స్థాయి అధికారులను నియా మకాలను పూర్తి చేసింది. వీరికి అనుబంధంగా ఆయా మండలాలకు చెందిన తహశీల్దార్ స్థాయి అధికారుల నియామకాలతో సిద్ధం కావడం గమనార్హం.

పారదర్శక ఎన్నికలు సాగేనా!

2015లో నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల ఫలితాల ప్రకటనలో పారదర్శకత కొరవడిన సంగతి తెలిసిందే. అప్పటి సాగునీటి సంఘాల ఎన్నికలను అధికార పార్టీ మెజార్టీ సంఘాలను ఏకగ్రీవం చేసుకుందనే ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఒంటిమిట్ట సాగునీటి సంఘ ఎన్నికపై ప్రత్యర్థులు కోర్టును ఆశ్రయించిన ఘటనలు ఉన్నాయి. తాజా సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణలో అప్రజాస్వామిక పోకడలు పునరావృతం గాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో తాజాగా రాష్ట్రప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల్లో రహస్య బ్యాలె ట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణకు మొగ్గు చూపింది.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

సాగునీటి సంఘాలకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం రహస్య బ్యాలెట్ విధానానికి మొగ్గు చూపించడంతో అనైతికతకు ఆస్కారం లేకుండా పోయింది.

- కె.శ్రీనివాసులు, ఎస్ఇ, ఇరిగేషన్, కడప.

సెకి ఒప్పందాలన్నీ రద్దు చేయాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు
- వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీగా పెరిగిన విద్యుత్ బిల్లులు దహనం

విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అదానీతో సెకి చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నీ రద్దు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నాదనావీధి, బజారు వీధి ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ విద్యుత్ బిల్లులను పరిశీలించి, కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచి ప్రజలపై భారాలు వేయడాన్ని ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం భారీగా పెరిగిన విద్యుత్ బిల్లులను బహిరంగంగా దహనం చేశారు. విద్యుత్ భారాలు రద్దు చేయాలి, అదానితో చేసుకున్న ఒప్పంధాలు రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు, ఇంధనపు ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు పేరుతో 40 శాతం ప్రజలపై భారాలు మోపిందన్నారు. చిన్న షాపు యజమాని నవంబర్‌లో రూ.600 కడితే డిసెంబర్‌లో రూ.1100 వచ్చిందన్నారు. 40 శాతం నుండి 80 శాతం వరకు భారీగా పెంచారన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2021-22 సంవత్సరానికి ఈ నాలుగురకాల ఛార్జీలు వేయడానికి సిద్ధం చేసిందని గనుక అది తప్పనిసరిగా కట్టాల్సిందేనని కూటమి ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపితే ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని ధ్వంసం చేయండని లోకేష్ పిలుపునిచారని గుర్తుచేసారు. అధికారంలో లేనప్పుడు ఒకమాట వచ్చాక ఇంకొకమాట మాట్లాడటం సరైందికాదన్నారు. అదానీతో సెకి చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నీ ముడుపులతో కూడిన ఒప్పందాలని తేలినప్పుడు వాటిని ఎందుకు రద్దుచేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెకితో చేసుకున్న ఒప్పందాలను గతంలో టిడిపి వ్యతిరేకించడాన్ని గుర్తుచేసారు. సౌర విద్యుత్ ఒప్పందాల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.1750 కోట్లు ముడుపులు ముట్టాయని చెప్పినా టిడిపి కూటమి ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. నిత్యం జగన్మోహన్‌రెడ్డిపై ఫైర్ అయ్యే పాలకులు నేడు అదానీతో లింకు ఉండటం వలన మోడీకి లొంగి పోవడం సిగ్గుచేటున్నారు. అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలవలన ప్రజలపై అదనంగా రూ.లక్ష కోట్ల భారాలు మోపటానికి సిద్ధపడితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థల లాభాలకోసం ప్రజల ఎందుకు బలికావాలన్నారు. ఇప్పటికే అదానీ మూడువేల మెగావాట్లు విద్యుత్‌ను సరఫరా చేస్తామని ఒప్పందంలో పేర్కొన్నా నేటికీ అమలు కాలేదని, దీనిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని, ఫైన్ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ఆదాని లాభాలు కోసం ప్రజలపై భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రామాంజులు, రామచంద్ర, మాధవ, షరీఫ్, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

'కుడా' చైర్మన్‌గా 'ముక్కా' ప్రమాణ స్వీకారం

ముక్కా రూపానందరెడ్డితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న జెసి అదితి సింగ్

ప్రజాశక్తి-కడప అర్బన్ : కడప అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా ముక్కా రూపానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కడప నగరంలోని ఓ కల్యాణ మండపంలో బుధవారం జెసి అదితి సింగ్ రూపానందరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, నాయకులు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా, బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ చిన్న పరిశ్రమలు శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వర నాయుడు, ఎమ్మెల్సీలు రాంగోపాల్‌రెడ్డి, రామచంద్రయ్య, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఎపి కార్పొరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి, జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, టిడిపి సంస్కృతి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేష్, చిట్వేలి మాజీ ఉపాధ్యక్షులు గుండయ్య నాయుడు, ఓబులవారిపల్లె మాజీ ఎంపిపి వేంకటేశ్వరరాజు, లాయర్ గుర్రప్ప, రాజుకుంట సర్పంచ్ గుత్తి నర్సింహులు, మన్నూరు నారాయణ నాయుడు, ముక్కా కుటుంబ సభ్యులు ముక్కా వరలక్ష్మి, ముక్కా సాయివికాస్‌రెడ్డి, టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను దగా చేసిన ప్రభుత్వం : 'చింతల'

వాల్మీకిపురం : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను దగా చేసిందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాయచోటి లో వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన నిరసన కార్యక్రమం పోస్ట ర్లను వాల్మీకిపురంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామంటూ సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఓట్లు వేయించుకొని రైతులను నట్టేట ముంచిందన్నారు. వైసిపి ప్రభుత్వం కంటే మిన్నగా రైతు భరోసాను అందిస్తామని గొప్పలు చెప్పి మరోసారి రైతులను మోసం చేశారన్నారు. వైసిపి తలపెట్టిన నిరసన కార్యక్రమానికి రైతులు, వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి మోసకారి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చింతల శివానందరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, ఉపసర్పంచ్ కేశవరెడ్డి, నాయ కులు అబ్దుల్ కలీమ్, కువైట్ ఇబ్రహీం, శ్రీధర్ రాయల్, రవి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** అన్నదాతల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం ఆడు తోందని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి రైతులకు అండగా వైసిపి పోస్టర్లను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వైసిపి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి సర్కారు నిర్వీర్యం చేసిందని మం డిపడ్డారు. ఏటా రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం కింద రైతులకు జగన్ సర్కార్ ఇచ్చేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల్లో ప్రకటించి ఇప్పటి వరకు నయాపైసా ఇవ్వలేదన్నారు. 13న వైసిపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, కొత్తపల్లి మహేష్ బాబు, నూర్ మొహిద్దీన్ ఖాన్, కొత్తిండ్లు హబీబ్, చరణ్, నూరుల్లా, డి.మహేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండించండి

- ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కేరళ పట్ల వివక్ష చూపుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ చర్యలు ఖండించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మోడీ సర్కార్ కేరళలోని వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు, అడ్డంకులు కల్పిస్తున్నదని, చట్టపరంగా రావాల్సిన నిధులు విడుదల చేయలేదని అందుకు నిరసనగా కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేరళ ప్రభుత్వానికి సంఘీభావంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయక కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రామచంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి యేతర ప్రభుత్వాల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని ఇందులో ముఖ్యంగా కేరళలోని సిపిఎం నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు అడ్డంకులు కలిపిస్తున్నదని పేర్కొన్నారు. చట్టపరంగా రావాల్సిన నిధులు ఇవ్వకపోవడమే గాక గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని కేరళ రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను తొక్కిపెడుతూ కేవలం సుప్రీం కోర్టు జోక్యంతో ఒత్తిడితో చేసుకుంటే అరకొర నిధులు ఇస్తున్నారని తెలిపారు. కేరళలోని భారత పెట్రోలియం లాంటి భారీ పరిశ్రమను అమ్మకానికి సిద్ధపడగా కేరళలో సంవత్సరం పాటు ఆందోళన చేస్తే కేంద్రం వెనక్కి తగ్గిందన్నారు. త్రివేంద్రం విమానాశ్రయాన్ని అదానికి అప్పజెప్పిందని తెలిపారు. కేరళలో తీవ్ర వర్షాల వలన వయనాడ్లో కొండ చరియలు విరిగి 400 మంది చనిపోవడమే గాక నాలుగు జిల్లాలు పూర్తిగా నీటి మట్టమయితే కేరళ ప్రభుత్వంతో పాటు దాతలు, ఇతర రాష్ట్రాల ప్రజల విరాళాలిచ్చి ఆదుకున్నారు తప్ప జాతీయ విపత్తుగా పరిగనించి కనీస సహకారం ఇవ్వలేదని తెలిపారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణ, పట్టణ అధ్యక్షులు మద్దెల చెన్నయ్య మాట్లాడుతూ కేరళ ప్రభుత్వానికి పరిమిత వనరులే ఉన్నప్పటికీ కనీసవేతనం రోజుకు రూ.600 అమలుచేయడంలోనూ 30 రకాల వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేసి అన్ని రంగాల కార్మికులకు వేతనాల్తో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో విద్య వైద్యం ఆరోగ్యం లోటు లేకుండా కృషి చేసిన కేరళను ఐక్యరాజ్యసమితి కొనియాడిందని తెలిపారు. అలాంటి కేరళను కేంద్రం నిదులివ్వకుండా అభివృద్ధికి ఆటంకపరుస్తున్నందుకు దేశవ్యాప్తంగా కేరళ సంఘీభావ దినంగా బిజెపికి వ్యతిరేకంగా చేపట్టే నిరసనలు, ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగబసిరెడ్డి, సిఐటియు నాయకులు సిద్దిమల్లు, సిద్దయ్య, శ్రీను, నాగరాజు వడ్డెర సంఘం నాయకులు చల్లా రెడ్డెయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ,పెద్ద వెంకట రమణ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నిరుపేద రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం మదనపల్లె జిల్లా ఆస్పత్రి ఎదుట ఐటియుసి, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఎసి, యువశక్తి ఫౌండేషన్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఐటియుసి డివిజన్ కన్వీనర్ జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రోగులు మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి వస్తున్నారన్నారు. ఎమర్జెన్సీ చికిత్సల నిమిత్తం 108, 104 వాహనాలను ఆశ్రయించి ఆసుపత్రికి చేరుతున్నారన్నారు. అత్యవసర విభాగంలో పరీక్షించి చికిత్స అందించాల్సిన డాక్టర్లు రోగికి ఫలానా జబ్బు ఉందని కూడా చెప్ప కుండానే వ్యాధికి సంబంధించిన డాక్టర్లు లేరని, ఎలాంటి స్కానింగ్‌లు మావద్ద లేవని, మీరు ఇక్కడ చేర్చడం వల్ల రోగికి జబ్బు నయం కాదని చెబుతున్నారన్నారు. వెంటనే ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లి చూపించుకోమని ఉచిత సలహా ఇస్తూ రోగుల బంధువులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంపై మెడికల్ సూపరింటెండెంట్ చొరవ చూపించి పేద, బడుగు బలహీన వర్గ రోగులకు స్వచ్ఛమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎపి స్టూడెంట్స్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వి. ఉత్తన్న, జిల్లా అధ్యక్షులు టి. గంగరాజు, సుబ్రహ్మణ్యం, హేమంత్ కుమార్, జశ్వంత్, నాగేంద్ర, వరప్రసాద్, గణేష్, సుకుమార్ మురళి పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ఆసియాలోనే అతి పెద్ద టమోటా మార్కెట్‌గా ప్రసిద్ధిగాంచిన మదనపల్లె టమోటో మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ విభాగంసమావేశం బుధవారం మార్కెట్ యార్డులో జరిగింది. ఇందులో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్ఎ.మస్తాన్, అధ్యక్షుడుగా ఎ.రామయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్.రసూల్, ఎస్.నౌషాద్(మొలక), కార్యదర్శిగా ఎస్.మహబూబ్‌బాషా, సంయుక్త కార్యదర్శిగా వై.చలపతి, కోశాధికారిగా ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, ఇసి మెంబర్లుగా 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. టమాటో మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీలు, కూలీల సంక్షేమమే ధ్యేయంగా నూతన కమిటీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో హమాలీలు, కూలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న ఎఎస్‌పి వెంకటాద్రి

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పోలీసు కుటుంబాలకు ఎప్పటికీ అండగా ఉంటామని జిల్లా అదనపు ఎస్‌పి వెంకటాద్రి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కొండూరు సతీష్ కుమార్ భార్యకు రూ.1.75లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారి కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యం అవ్వకుండా చూస్తామని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కార్యక్రమంలో ఎఒ బి.కృష్ణుడు పాల్గొన్నారు.

స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాయచోటి : 2023 ఏప్రిల్‌లో జరిగిన పదవ తరగతి జవాబు పత్రాలు దిద్ది మార్కుల వేసిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన టిఎ, డిఎ, రెమ్యూనరేషన్ చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మాట్లాడుతూ రూ.18 లక్షలు చెల్లించాల్సి ఉండగా రెండేళ్లు కావస్తున్న ఇంతవరకు చెల్లించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ అలస త్వంపై విచారించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, రెమ్యూనరేషన్ చెల్లింపుపై కలెక్టర్ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత బాధ్యులు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని నిర్లక్ష్యంగావ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఎజె ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎస్.కె రజాక్ సాహెబ్

ప్రజాశక్తి -పీలేరు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎస్.కె.బాషా సాహెబ్ అన్నారు. పీలేరు పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఎజె ఆస్పత్రిని బుధవారం ఎస్.కె.బాషా సాహెబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా పేదలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ ఎస్.కె.అలీం, డాక్టర్ డి.జెన్నీఫర్ మాట్లాడుతూ తమ ఎజె ఆస్పత్రిలో ఆపరేషన్ అవసరం లేకుండా నడుము, మోకాళ్ళ నొప్పికి తాత్కాలిక పరిష్కారం చూపబడుతుందని పేర్కొన్నారు. కీళ్ల నొప్పులు, నడుము, భుజం నొప్పి, విరిగిన ఎముకలు, తిమ్మిర్లు, మంటల సమస్యలకు వైద్యం అందించ నున్నట్లు చెప్పారు. షుగర్, హైబీపీ, గుండె, కిడ్నీ, విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగీ, ఆస్తమా, కామెర్లు, రక్తహీనత, తలనొప్పి, మైగ్రేన్, పక్షవాత నివారణ, మూర్ఛ వ్యాధి, నరాల బలహీనత, దగ్గు, జలుబు, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలకు, అత్యవసర చికిత్సలో భాగంగా పాము కాటు, తేలుకాటు, పాయిజన్ కేర్, హార్ట్ ఎటాక్, యాక్సిడెంట్ కేసులకు అన్నివేళలా చికిత్స చేయబడుతుందని అన్నారు. డిజిటల్ ఎక్సరే, అన్ని రకాల రక్త పరీక్షల సౌకర్యం, అన్ని రకాల హెల్త్ కార్డ్స్‌పై వైద్య సేవలు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కె.మహబూబ్ బాష, డాక్టర్ ఎస్.కె.ఎం.వాసీమ్, పీలేరు పట్టణానికి చెందిన పలు వైద్యశాలల నిర్వాహకులు, వైద్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

హర్షిత ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఏర్పాటు చేసిన హర్షిత ఆస్పత్రిని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఎం.సురేష్ కుమార్‌రెడ్డి కుమార్తె డాక్టర్ హర్షిత, వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ఫీజుల విషయంలో కాస్త చూసి వ్యవహరిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలని చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ హర్షితరెడ్డి, వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యులు హర్షితరెడ్డి మాట్లాడుతూ మొటిమలు, అలర్జీ, చుండ్రు, జుట్టు రాలుట, తామర, సోరియాసిస్, తెల్ల మచ్చలు, మంగు పులిపుర్లు, ఇతర చర్మవ్యాధుల సమస్యలకు ఇక్కడ చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వగళ్ళ చిన్నా, అమర్నాథ్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.



ఆస్పత్రి యాజమాన్యంతో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ర్యాలీ చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-వీరబల్లి

బాల్యవివాహాలు అరికట్టాలని ఎపిఎం ఖాదర్‌వలి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన వీరబల్లి గ్రామ సమాఖ్య ఇసి సమావేశంలో మాట్లాడారు. ఆడపిల్లల ఎదుగుదలను అడ్డపడడం వల్ల భవిష్యత్‌లో అనేక సమస్యలతో ఇబ్బంది ఎదుర్కోవలసి ఉంటుంద న్నారు. ఆడపిల్లలను అన్ని కోణాలలో మగ పిల్లలతో సమానంగా చూసుకోవాలని కోరారు. సమాజంలో మహిళల పట్ల వివక్షత చూపరాదని అన్నారు. అందరూ పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలు వద్దంటూ మహిళలు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సిసిలు సుధాకర్, గంగాధర్, విఐఎలు ప్రభాకర్, సభ్యులు పాల్గొన్నారు.

శాశ్వత డీలర్ల నియామకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఏడు చౌక దుకాణాలకు శాశ్వత డీలర్లకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు తహశీల్దార్ అరవింద్ కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పుల్లంపేట ఒసి, టివి ఎన్ఆర్ పురం బిసి-ఎ (మహిళ), టి.కమ్మపల్లి ఒసి (పిడబ్ల్యు బి డి), రంగంపల్లి ఎస్‌టి (మహిళ), కోనియ్యగారిపల్లి ఒసి , వత్తలూరు ఎస్‌సి, తిప్పాయపల్లి బిసి-ఎ చౌక దుకాణాలకు శాశ్వత డీలర్లకు నియామక ప్రక్రియ చేపడుతున్నట్లుగా ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండి 40 సంవత్సరాల లోపు వయసు కలిగి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫారంను తీసుకొని 15లోగా అందించాలన్నారు. మరిన్నీ వివరాల కోసం తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

మురుగునీటిని చూపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎక్కడి చెత్త అక్కడే...
ఫిర్యాదు చేసినా స్పందించరా?

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట పురపాలక పరిధిలో ఎక్కడ చెత్త అక్కడే ఉంటూ దుర్గంధం వెదజల్లుతోందని కాంగ్రెస్ పార్టీ రాజంపేట కో-ఆర్డినేటర్ పూల భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ నాయ కులతో కలిసి పురపాలక వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా పూల భాస్కర్ మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, ఈ విషయమై ఇటీవల మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేదని అన్నారు. ప్రయివేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పామని, వారిచే మురుగు తొలగిస్తామని కమీషనర్ నాగేశ్వరరావు చెప్పి పదిరోజులు గడచినా చర్యలు శూన్యమని అన్నారు. రెండవ వార్డులో తిరుపతి ప్రధాన రహదారి వద్ద అపోలో టైర్ దుకాణం సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందినా మురుగు నీటిలో దాటి వెళ్ళలేక వారు అడ్డంగా ఇసుక మూటలు వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. మద్యం దుకాణాల వద్ద గ్లాసులు, చెత్త విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా పేరుకుపోయిందని పేర్కొన్నారు. డ్రెయినేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఫిర్యాదు చేసినా పురపాలక శాఖ స్పందించదా అని ప్రశ్నించారు. పురపాలక శాఖ నిర్లక్ష్యం వీడి పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షకు కార్యాచరణ చేప డతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగూర్, శివ, గఫూర్, బాషా పాల్గొన్నారు.

అందుబాటులోకి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

తంబళ్లపల్లెలో భారత్ నెట్ డిజిటల్ ఇండియన్ ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి బుధవారం పట్టణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. మండలంలో దేవరపురుజు, కోసవారిపల్లె, తంబళ్లపల్లెలో ఇప్పటికే పనులు పూర్తయ్యాయి, బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. త్వరలో కోటకుండా, కుక్కరాసపల్లి, మర్రిమాకులపల్లి గ్రామాలకు 4జి సేవలు అందుబాటులోకి తేనన్నట్లు తెలిపారు.

5న చలో కడపను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-పీలేరు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇమాములు

ఈనెల 15న జరగనున్న చలో కడప కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యతను ముస్లిం జమాత్ అందరం కలిసి తీసుకుందామని పీలేరు పట్టణ ముతవల్లీలు, ఇమాములు, మౌజన్లు తెలిపారు. బుధవారం పీలేరు పట్ట ణంలోని జామియా మసీదులో మత పెద్దలందరూ సమావేశమై చలో కడప పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జాతీయ ఐక్యత, దేశ ప్రజల సమానత్వం, దేశ సమగ్రత కోసం ఈనెల 15న ఆదివారం సాయంత్రం 4 గంటలకు కడప బైపాస్ రోడ్డు, ఆజాద్ నగర్‌లోని జయరాజ్ గార్డెన్స్ లో జమియత్-ఒలమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు గౌరవ ముఖ్య అతిథిగా జమియత్-ఒల మా-ఏ-హింద్ అధ్య క్షులు జనాబ్ మౌలానా అర్షద్ మదని సాహెబ్ హాజరుకానున్నారని తెలి పారు. ఆహ్వానితులుగా ప్రధాన కార్యదర్శి హజరత్ మౌలానా ముఫ్తీ సయ్యద్, మాసూమ్ సాఖీబ్ ఖాసిమి సాహెబ్ వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీలేరు పంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబాషా, ముతవల్లీలు అల్లావుద్దీన్, రియాజుల్లా, రఫీ, షాబుద్దీన్, ఇందాదుల్లా, హారున్, అస్లాం, మస్తాన్, అమీరుల్లా, ఇమాములు అబ్దుల్లా, తమీమ్, ముస్తఫా, నవాజ్, ఖాజీ నవాజుద్దీన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IIND ADDL., DISTRICT JUDGE, MADANAPALLI

Execution Petition No. 202 /2022
Arbitration Case. No. 402 /2016

Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Madanapalli rep., by its S.P.A. Holder G.Ramachandra.
...Decree Holder

And

1. E.Ramanayya (Died), 2. Narendra Mekala
3. J.Chinna Ramanaiah, 4. Sankaramma
5. E.Prasad (Died), 6. E.Prabhakar
7. E.Bhanu Prakash, 8.E.Prabhakar

... Judgment debtors

NOTICE TO J.Dr No.3 U/o XXI, R 37 C.P.C

1. J.Chinna Ramanaiah, S/o Sriramulu, D.No.11-19, Chilakavaripalli, CTM, Madanapalli, Annamayya District.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on 19-12-2024 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte in your absence.

Hearing Date : 19-12-2024
Time : 10:30AM.

//By Order of the Court//

B.CHANDRA SEKHAR RAO B.A., B.L.,
K.SRINIVASULU, B.A., L.L.B.,
C.SOMUSEKHAR, B.A., B.L.,
Advocate for Petitioner/D.Hr

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తట్టివారిపల్లి పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, పేదల భూములను కాపాడడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతులు భూములకు సంబంధించి ఆన్‌లైన్, పట్టాదారు పాసుపుస్తకాల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. అనంతరం సర్పంచ్ దీపా వేమారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎవరికైనా భూస మస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే, రెవెన్యూ అధికారులచే పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, పంచాయతీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యేతో కలిసి తీసుకున్నారు. కార్యక్రమంలో షంషీర్, టిఎన్‌టియుసి నాయకులు ఖాసీం, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని దిగువపాలెం, అన్నగారి పల్లెల్లో రెవె న్యూ సదస్సు జరిగింది. నోడల్ అధికారి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, తహశీల్దార్ హరికుమార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 25 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. 10 డికెటిపట్టాలు మంజూరు చేయాలని, 4 ఇంటి పట్టా మంజూరు కోసం, 2 భూ సర్వే, ఒకటి అన్నాగారిపల్లె గ్రామానికి శ్మశాన వాటికకు ప్రభుత్వ భూమి కోసం, 8 రెవెన్యూ రికార్డుల నమోదు కొరకు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సమస్యలను పరిష్క రించేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ ఉదయ్ కిరణ్‌రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామ్‌రాజ్, అధికారులు పాల్గొన్నారు.

మదనపల్లి: ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

రేపు పెద్దూరులో రెవెన్యూ సదస్సు

పుల్లంపేట : ఓబులవారిపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం తహశీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు ఉదయం 9 గంట ల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ రెవెన్యూ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ రైతులు అడంగల్ రాకపోవడం, వన్ బి రాకపోవడం, పట్టాదారు పాసు పుస్తకానికి ఆధార్ నెంబర్ లింక్ చేయడం, మొబైల్ నెంబర్ లింక్ చేయడం, తల్లి, తండ్రి లేదా భర్త ఎవరైనా చనిపోతే వారి పేరు మీద ఉన్న భూమిని వారి వారసులకు మార్చడం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి రుసుం లేకుండా గ్రామ సచివాలయంలో ఉచితంగా పొందవచ్చునని తెలి పారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, గ్రామ సర్వే మొదలైన వారు హాజరవుతారని పేర్కొన్నారు. భూ సమస్యలు గల రైతులు ఆధారాలను, జిరాక్స్ పత్రాలను తీసుకొని గ్రామసభలో పరిష్కరించుకోవచ్చని తెలి పారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

రామాపురం : రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతసముద్రం పంచాయతీ బోటుమీదపల్లి గారాల మడుగు తదితర గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ కవిత సాయల్‌హెల్త్ కార్డులను రైతులకు అందించారు. యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం, పంటల బీమా నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఎఒ శీకర్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలు పెట్టుకోవడం, ఇ-పంట నమోదును రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని సూచించారు. పకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి పి.మస్తాన్ మాట్లాడుతూ రైతులు ఘన జీవామృతం, ద్రవా జీవామృతం, నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది లక్ష్మీదేవి, గాయత్రి మాట్లాడుతూ మామిడి తోటలు ఉన్న వారు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి.ప్రభాకర్, ఎ.లోకేశ్వర్ రెడ్డి , వెటర్నరీ అసిస్టెంట్ తనూజ, రైతులు పాల్గొన్నారు. **రామపురం:** రబీ సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. మండలంలోని నీలకంఠరావుపేట సుద్దమల్ల గ్రామపంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్నవరి వేరుశనగ పంటలకు ఈ నెల 15లోపు, వరిపంటకు 31లోపు పంటల బీమా చేసుకోవాలని చేసుకోవచ్చని తెలిపారు. వరి పంటకు ఎకరానికి రూ.126, వేరుశనగ పంటకు రూ.96 ప్రీమియం చెల్లించి పట్టాదారు పాస్ పుస్తకం, పంట సాగు చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం మీసేవ కేంద్రంలో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ టమోటా సాగుచేసిన రైతులు ఈ నెల 15 లోపు ఎకరానికి రూ.1600 ప్రీమియం, మామిడి తోటల రైతులు రూ.2250 ప్రీమియం చెల్లించి బీమా చేసు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ అశోక్ కుమార్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **గాలివీడు :** మండలం లోని గోరాన్ చెరువు పంచాయతీ ఐసిఆర్‌పిలు ఎస్. పరమేశ్వరి, జి.గంగాదేవి, ఎం.నాగేశ్వరిల సొంత పొలంలో డిఆర్‌పిఎం మోడల్ వేయడం జరిగింది. ఈమోడల్ విధానం గురించి మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ బీడుపొలంలో నేలను దున్నకుండా మూడు అడుగుల వెడల్పుతో ఒక అడుగు విస్తీర్ణంలో తూర్పు వైపు మటిక పడమర వైపు సజ్జ ఉత్తరం వైపు అలసంద దక్షిణం వైపు అనప మధ్యలో ఒకసారి ఆముదం ఒకసారి కంది పెట్టుకోవాని తెలిపారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేసి విత్తన బంతులు తయారు చేసుకుని నేలలో తేమ లేని సందర్భంలో కూడా వేసుకోవచ్చుపి అపాకపనేజ ఈ విధానంలో ఎకరాకు కంది 0.250కిలో, ఆముదం1/2 కిలో, సజ్జ0.100 కిలో, అలసంద 0.300కిలో, అనప1/2కిలో, గోరుచిక్కుడు, 0.200 విత్తనం సరిపోతుందన్నారు. ఇలా వేసుకుంటే నేలను దున్నుకునే ఖర్చు ఉండదని అన్నారు .కార్యక్రమంలో మండల ప్రకృతివ్య వసాయా మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ, డిజిటల్ ఇంచార్జెస్ నరసింహ, మండల ఇన్‌ఛార్జి వెంకటరమణ, ఎంసిఎ బండ పల్లి నాగరాజు, ఎం.ఎ. యశోదమ్మ, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-నందలూరు

విభిన్న ప్రతిభావంతులను చిన్న చూపు చూడకుండా వారిని ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ తెలిపారు. బుధవారం నాగిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో మండల సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు రంగస్వామి, వసుంధర దేవి ఆధ్వర్యంలో ఎస్‌టి ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి పల్లె ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగేంద్రబాబు, బయాలజీ ఉపాధ్యాయులు ఆనందచారి, జాతీయ వికలాంగ క్రికెటర్ శివకోటి తది తరులు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైఫండ్ , చిన్నపాటి శస్త్ర చికిత్సలు, వీల్ చైర్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు లాంటి అనేక సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. వీటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను పాఠశాలలకు, భవిత కేంద్రానికి పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలను, చిత్రలేఖనం, నృత్య పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు, తల్లిదండ్రులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అనుదీప్, ఎస్‌టి ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆసియా కలీం, ప్రధానో పాధ్యా యులు గాయత్రి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :**విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే వెలుగు సంస్థ ధ్యేయమని సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. వెలుగు సంస్థ ఆవరణంలో వృద్ధునికి వీల్ చైర్, దివ్యాంగుడికి చంక కర్రలు, వృద్ధురాలికి వినికిడి యంత్రాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఉదయ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న ఎస్. ఇక్బాల్ హుస్సేన్ అనే వృద్ధునికి వీల్ చైరును, గుర్రంకొండ మండలం, చిట్టిబోయనపల్లిలో నివాసముంటున్న నిరుపేద జి.శ్రీరాములు అనే విభిన్న ప్రతిభావంతుడికి చంకకర్రలు, వెలుగు వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుచున్న యశోదమ్మకు వినికిడి యంత్రాలను అందించినట్లు తెలిపారు. ఎవరికైన ఉపకరణాలు అవసరమైతే సహాయం అందేలా చూస్తామన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్

వర్మీకంపోస్టు తయారీపై ముగిసిన శిక్షణ

వర్మీ కంపోస్ట్ పై అవగాహన కల్పిస్తున్న మంజుల

ప్రజాశక్తి-కలికిరి

వర్మీకంపోస్టుపై గ్రామీణ యువతకు కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో వారంరోజుల పాటు జరిపిన వృతి నైపుణ్య శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసిందని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, డాక్టర్ కె . మంజుల తెలిపారు. చివరి రోజు వర్మీకంపోస్ట్ ఒడవడం, జల్లు బెట్టడం, కొత్తగా నాటిన మొక్కలకు పాదులలో వేయడం తదితర అంశాలను వివరించారు. అనంతరం వర్మీకంపోస్ట్ ప్యాకింగ్, మార్కె టింగ్‌పై అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పశు సంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, సిహెచ్ గిరినాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ శాతం రైతులు పాడి పరిశ్రమను కూడా చేపడుతున్నారని, కాబట్టి పేడ ఎరువు సులభంగా దొరుకుతుందని, అన్నారు. ఆ దిబ్బ ఎరువలను వర్మి కంపోస్ట్‌గా మార్చి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. మంజుల మాట్లాడుతూ నేలను సంరక్షించుకోవడానికి, అన్ని రకాల పంటల నాణ్యత సేంద్రీయ ఎరువులలో ముఖ్యమైన వర్మీకంపోస్ట్ సంబంధించిన ఈ శిక్షణా కార్యక్రమం గ్రామీణ యువతకు ఉపయో గపడుతుందని అన్నారు. ఆత్మ వారి అనుసందానంతో గ్రామీణ యువతకు చాలా ఉపయోగ పడాలి అనే మంచి ఉద్దేశముతో వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన కలకడ మండలం, పాపిరెడ్డిగారిపల్లెకి చెందిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ వర్మీకంపోస్ట్ బెడ్లను తయారు చేసు కోవడం, అందులో ఉపయోగించే వానపాములు గురించి, వర్మీకంపోస్ట్ వాడే విధానం, వాడడం వల్ల లాభాలు గురించి చాలా విషయాలు తెలుసు కున్నా మని అన్నారు. అనంతరం వారం రోజులు శిక్షణా కార్యక్రమానికి వచ్చిన 15 మంది గ్రామీణ యువతకు పరీక్ష పెట్టి వారి నైపుణ్యం ఎంత వరకు పెరి గిందో తెలుసుకొని, అందరికీ సర్టిఫికేట్‌లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేతలు, సిబ్బంది, గ్రామీణ యువత పాల్గొన్నారు.

నీటి అనాలసిస్‌ను కోరిన డివిఎంసి సభ్యులు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పంచాయతీలోని వాటర్ ప్లాంట్‌ల నీటి అనాలసిస్‌ను జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధిషావలి ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ కోరారు. బపట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఆయన ఎఇని కలిసి పీలే రు పంచాయతీ పరిధిలో దాదాపు 25 వాటర్ ప్లాంట్లున్నాయని, గడచిన మూడు సంవత్సరాలుగా పీలేరు ప్రజలు తాగునీటి అవసరాల కోసం ఈ వాటర్ ప్లాంట్ల నీటిని వినియోగిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో వాటర్ ప్లాంట్ ద్వారా అందిస్తున్న నీటిలో బ్యాక్టీరియా, లవణాలు టిడిఎస్, ఇతర పరీక్షలు చేసి అనాలసిస్ రిపోర్టును లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

నీటి సరఫరా అధికారిని వివరాలు కోరుతున్న బోధిషావలి

వృథాగా పోతున్న తాగునీరు

అజ్జమరెడ్డిపల్లిలో పారిశుధ్యం అధ్వానం

-కలుషితమవుతున్న తాగునీరు..రోగాల బారినపడుతున్న ప్రజలు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి - రామసముద్రం

జ్వరంతో బాధపడుతున్న చిన్నారులు

మండలంలోని కాప్పల్లి పంచాయతీ అజ్జమరెడ్డిపల్లి గ్రామంలో పారిశుధ్యం అద్వానంగా ఉందని, తాగునీటి బోరు నీరు కలుషితమైందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా గ్రామంలో తాగునీరు మురుగునీరు కలుషితమై తాగునీటి బోరు వద్దకు చేరి భూమిలోకి ఇంకుతుందని అన్నారు. తాగునీటి బోరువద్ద సైక్లింగ్ ప్రక్రియ కొనసాగుతుండటంతో తాగునీరు కలుషితమవుతుందని, అదేనీటిని ప్రజలు తాగుతున్నారని అన్నారు. గ్రామంలో ఎక్కడా మంచినీటి సరఫరా జరిగే కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో వ్యవసాయ విద్యుత్ సరఫరా వుండే 7 గంటలు కుళాయిలు ద్వారా నిత్యం నీరు వృథాగా వెళుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. రోడ్లు, డ్రెయినేజీ కాలవులు లేకపోవడంతో ఇళ్ల మధ్యలో వీధుల గుండా మురుగునీరు పారుతోందని ప్రజలు ఆవేదన వ్యకతం చేస్తున్నారు. గ్రామంలో చాలా మంది పిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య చర్యలు మెరుగు పరచి, తాగునీరు కలుషితం కాకుండా చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాలీబాల్ టీమ్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

వాలీబాల్ టీమ్‌కు 'మిట్స్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం(జెఎన్‌టియు) యూనివర్సిటీ అనంతపూర్ వాలీబాల్ టీంకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బిటెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న బి. అమోస్, రెండవ సంవత్సరం మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న నాజిద్ సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ వాలీబాల్ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనందుకు గర్వంగా ఉందని అన్నారు. ఈ విద్యార్థులు ఈనెల 18 నుంచి 22 వరకు తిరువనంతపురంలోని కేరళ విశ్వవిద్యాలయంలో జరిగే ప్రతిష్టాత్మక వాలీ బాల్ పోటీలలో తమ నైపుణ్యాలను, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారని తెలిపారు. అమోస్, నాజిద్‌లను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, పీడీ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

జమిలి ఎన్నికల నిర్ణయం సరైందికాదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

జమిలి ఎన్నికల నిర్ణయం సరైంది కాదని, సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జమిలి ఎన్నికలు దేశానికి అనవసరమన్నారు. ఆచరణ సాధ్యం కాదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అభివృద్ధికి అడ్డు వస్తోందనడంలో వాస్తవం లేదన్నారు. జగన్ పాలనలో పేదల ఇళ్ల నిర్మాణం నత్త నడకన సాగితే.. చంద్రబాబు పాలనలో పడకేసిందని విమర్శించారు. సమావేశంలో పులివెందుల మండలశాఖ అధ్యక్షులు అనిల్ కుమార్‌రెడ్డి, లింగాల అధ్యక్షులు శంకర్‌రెడ్డి,సాయి, అమర్, రాజు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం

ప్రజాశక్తి-ములకలచెరువు

రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. ములకలచెరువు మండలం, పెద్దాపాల్యం పంచాయతి, గొల్లపల్లికి చెందిన సూర్య నారాయణ(55) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సూర్య నారాయణ తన స్కూటర్లో గొల్లపల్లి నుంచి రహదారి దాటాడు. అయితే ములకలచెరువు నుంచి మదనపల్లె వైపు వెళ్తున్న బులోరో వాహనం సూర్యనారాయణ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో రైతు సూర్యనారాయణ దుర్మరణం చెందాడు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండలం కేంద్రం రామాపురం సమీపంలోని డాల్ఫిన్ డాబా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని తీవ్రంగా గాయపడిన వీరపోగు శివశంకర్(19) అనే యువకుడు కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. హసనపురం గ్రామ పంచాయతీ పప్పిరెడ్డిగారిపల్లె దళితవాడకుకు చెందిన వీరపోగు శివ శంకర్ రావులపాలెం నుంచి బైక్‌లో తమ గ్రామానికి వెళుతుండగా డాల్ఫిన్ డాబా వద్దకు రాగానే రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న లారీ డ్రైవరు అతి వేగంగా అజాగ్రత్తగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో. తీవ్ర గాయడినట్లు తెలి పారు. రామాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారని అన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడ ని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ అదృశ్యం : కేసు నమోదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మంజుల (ఫైల్ ఫొటో)

మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిసిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయతీ, యనమలవారిపల్లెకు చెందిన నిమ్మనపల్లె మంజుల(49) నవంబర్ 29న ఇంటిలో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు, బంధువులు పలుచోట్ల వెతకినా ఆచూకీ తెలియ లేదు. ఆమె తమ్ముడు ప్రశాంత్ కుమార్ ఫిర్యాదు చేయడంతో అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.